# కార్యకర్తలు పార్టీ బలోపేతనికి కృషి చేయాలి

**-పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు ఉంటుంది**

**-రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



దుద్దెడ కార్యకర్తల జైనింగ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కొండపాక, మార్చి 9, ప్రభాతవార్త**

కార్యకర్తలంత కలిసి పార్టీ పటిష్టత కోసం పని చేయాలని రవణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అదివారం దుద్దెడలో అనంతుల నరేందర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడరు. కొత్త పాత అనే తేడాలు లేకుండా కార్యకర్తలంత కలిసి పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామినలు కా ంగ్రెస్ పార్టీ తప్పకుండా నేరవేరుస్తుందన్నారు. రాష్ట్రంలో ఎంపి ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డక డబుల్ ఇంజన్ అధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం జోరుగా సాగుతాయని తెలిపారు. పార ఈట కోసం ఎపని చేసే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని వివరించారు. అంతకు ముందు అనంతుల నరేందర్ అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తుంకుంటా నర్సా రెడ్డి సమక్షంలో దాదాపు 300 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి అహ్వానించారు. మాజీ ఎంపిపి అనంతుల పద్మ, పిఎసిఎస్ దుద్దెడ డైరెక్టర్ సారయ్య, సిర్సనగండ్ల పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేశం, కొండపాక మాజీ ఉప సర్పంచ్ అరె బాస్కర్‌తో పాటు కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొండపాక, కుకునూరుపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు వాసరి లింగరావు, విరుపాక శ్రీనివాస్‌రెడ్డి, మంచాల చిన్న శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగపూరి మురళి, ప్రతాప్ చందర్, బచ్చలి అండాలమ్మ, వీరేశం, బోడపట్ల ఐలం శివ, రెడ్డమైన రవీందర్, కొల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణోత్సవం

**పెద్దశంకరంపేట, మార్చి9 ప్రభాతవార్త:**

మహా శివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయం చుట్టూ శనివారం బండ్ల ఊరేగింపు (శకట భ్రమనోత్సవం) అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దశంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తమ ఎడ్ల బండ్లను అందంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. దేవాలయంలో మధ్యాహ్నం ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో అత్యంత వైభవంగా జరిపించారు. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు సమీప కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, ప్రజలు జాతర ఉత్సవాల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. తహశీల్దార్ గ్రేసిబాయి ఉత్సవాలను పర్యవేక్షించారు. ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.




మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతి

**వర్గల్, మార్చి 9 (ప్రభాతవార్త):**

ప్రమాదవశాత్తు చెరువులో మునిగి వ్యక్తి మృతిచెందిన సంఘటన వర్గల్ మండలం తున్కిఖాల్సా గ్రామంలో చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం తున్కిఖాల్సా గ్రామానికి చెందిన మన్నె కిష్టయ్య(50) అనే వ్యక్తి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పొలం వద్దకు వెళ్తున్నాని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుపక్కల ప్రదేశాలలో వెతకగా కనిపించలేదు. కిష్టయ్య తమ్ముడు మన్నె పెంటయ్య తన వ్యవసాయ పొలం వద్ద కిష్టయ్య దుస్తులు కనిపించడంతో కిష్టయ్య కుమారుడు శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి చెప్పాడు. దీంతో వారి వ్యవసాయ పొలానికి సమీపంలో ఉన్న తాపలగన్ చెరువు వద్దకు వెళ్ళి చూడగా అందులో శవమై కనిపించాడు. చెరువులో చేపలు పట్టడానికి దిగి చేపల వలల కారణంగా ప్రమాదవశాత్తు మునిగి పోయి మృతిచెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ పేర్కొన్నారు.

# గత ప్రభుత్వం హామీ ఇచ్చి నాలుగేండ్లు.!

**-పనులకు శంకుస్థాపన చేసి యేడాది..అయిన పూర్తి కానీ ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులు**

**-మధ్యలోనే పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్**

**-కంకర, డస్టు పోసి వదిలేయడంతో నిత్యం లేస్తున్న దుమ్ము**

**-అవస్థలు పడుతున్న ప్రయాణీకులు**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్ది పేట నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట వరకు రోజు రోజూకు పెరిగిపోతున్న రవాణాతో అప్పటి సిఎం కెసిఅర్ 2020 డిసెంబర్‌లో సిద్ధిపేట నుంచి ఇల్లంతకుంట వరకు 25 కిలో మీటర్ల మేర రూ.148 కోట్లతో ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం చేపడుతామని దాదాపు నాలుగేండ్ల క్రితం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే!.. అప్పటి సిఎం కెసిఅర్ నాలుగేండ్ల క్రితం హామీ ఇవ్వగా రోడ్డు నిర్మాణ పనులకు గత యేడాది జనవరి 24న అప్పటి అర్థిక, వైద్య అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. హామీ ఇచ్చి నాలుగేండ్లు గడిచిపోతున్న పనులకు శంకుస్థాపన చేసి యేడాది దాటిపోతున్న ఫోర్‌లైన్ పనులు మాత్రం పూర్తి కావడం లేదు. మొదట దశలో సిద్ధిపేట నుంచి చిన్నకోడూరు శివారు వరకు ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులకు అప్పటి సర్కారు రూ. 66 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఎంతో అర్భాటంగా ప్రారంభించిన ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి.

### మధ్యలోనే పనుల నిలిపివేత అవస్థలు పడుతున్న ప్రయాణీకులు

ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం పనులు మధ్యలోనే నిలిపివేయడంతో ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. లింగారెడ్డిపల్లి, పెద్దకోడూరు మధ్యలో దాదాపు కిలో మీటరు మేర రోడ్డు పనులు పూర్తి చేసి డివైడర్ నిర్మించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి సిద్ధిపేట నుంచి లింగారెడ్డిపల్లి వరకు నిర్మాణం పనుల్లో భాగంగా రోడ్డుపై కంకర, డస్టు పోసి పనులు నిలిపివేసి నెలలు గడిచిపోతున్న పట్టించుకునే నాథుడు లేడు. లింగారెడ్డిపల్లి ఇందిరమ్మ కాలనీ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డుపై పెద్ద గొయ్యి తీసి పనులను మధ్యలోనే నిలిపి వేశారు. ఇటు రోడ్డుపై కంకర, డస్టు పోసి వదిలేయడంతో రోడ్డుపై నిత్యం దుమ్ము లేస్తుండడంతో ప్రయాణీకులు, ఇందిరమ్మ కాలనీలో రోడ్డు ముందున్న ప్రజలు పడుతున్న ఇబ్బందులు అంత ఇంత కాదు. దీనికి తోడు రోడ్డుపై కంకర రాళ్లు తేలడంతో ప్రయాణీకులు రోడ్డుపై ప్రయాణించాలంటే జంకుతున్నారు. ప్రతి నిత్యం ఈ రోడ్డు గుండా వేలాది మంది ద్విచక్రవాహనాలపై, అటోలలో, బస్సులో ప్రయాణం చేస్తుంటారు. రోడ్డుపై కంకర రాళ్లు తేలిన దుమ్ము లేస్తున్న పెద్ద గొయ్యి తీసి బ్రిడ్జి పనులు మధ్యలో నిలిపి వేసిన పట్టించుకొనే వారు లేకపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందిరమ్మ కాలనీ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్డు మధ్యలో తీసిన గొయ్యి వద్ద ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయని ప్రయాణీకులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణ పనులకు వేసిన శిలాఫలకం

### పనులు నిలిపివేసిన కాంట్రాక్టర్ పట్టింపు లేని అర్అండ్‌బి అధికారులు

సిద్ధిపేట నుంచి చిన్నకోడూరు శివారు వరకు మొదటి దశలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపి వేసిన అర్అండ్‌బి అధికారులకు పట్టింపు లేకుండాపోయింది. అర్అండ్‌బి అధికారుల, కాంట్రాక్టర్ పనితీరు చూస్తుంటే నవ్వితే నవ్విరి మాకేంటి సిగ్గు అన్నట్లు ఉందని చెప్పక తప్పదు. రోడ్డుపై కంకర వేసి, డస్టు పోసి పనులు నిలిపివేయడంతో కంకర రాళ్లు తేలడంతో పాటు విపరీతంగా దుమ్ము లేస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై తేలిన కంకర రాళ్లతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.



రోడ్డుపై కంకర, డస్టు పోసి నిలిపి వేసిన నిర్మాణ పనులు

# జజ్జనకరి జనాలే...వన జాతర భళారే

**-2వ రోజు ఘనంగా బండ్ల ఊరేగింపు**

**-శివమెత్తిన శివసత్తులు -భోనాలేత్తి పూనకాలు**

**-పోతరాజుల గావు కేకలు**



వనదుర్గామాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం



జాతరలో ఎడ్ల బండ్ల ఊరేగింపు దృశ్యం

**పాపన్నపేట, మార్చి 9, ప్రభాతవార్త:**

గజ్జల సప్పుళ్లు...డప్పుల దరవులు... శివసత్తుల ఆటలు... పోతరాజుల గావు కేకలతో ఏడుపాయల కొండకోనలు దర్గమ్మ నామస్మరణతో దద్దరిల్లుతోంది. ఎక్కడ చూసనా జనసందోహపం.. ఏడుపాయల వనం జనారణనయంగా మారింది. జాతరలో ముఖ్య ఘట్టమైన బండ్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా కొనసాగుతోంది. ఉత్సవాలను తిలకించేందుకు రాష్ట్ర ప్రజలే కాకుండా పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ్రజలు లక్షలాధిగా తలరిరావడంతో బండ్ల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా కొనసాగింది. జానపదుల సంస్కృతికి అద్దం పట్టే విధంగా రెండవ రోజైన శనివారం బోనాల ఊరేగింపుతో జోరు కొనసాగింది. పోతరాజు నృత్యాలతో కనువిందు చేసింది. శవసత్తుల గజ్జెలతో దద్దరిల్లిపోతోంది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే మహా జాతరలో బండ్ల ఊరేగింపు శనివారం సాయంత్రం అట్టహాసంగా ప్రారంభం అయింది. ఉదయం నుంచి హైద్రాబాద్, కర్ణాటక, ఆంద్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి తరలిరాగా తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల జాతరు అన్ని రహదారులు ఏడుపాయల వైపు మర్లాయి. ఆనకట్ట,పోతిరెడ్డిపల్లి చౌరస్తా గుండా చీమల దండును తలపించే విధంగా భక్తులు లక్షలాది సంఖ్యలో తరలివచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను భక్తులు వినియోగించుకుని పుణ్యస్నానాలు ఆచరించి దుర్గామాతను దర్శించుకుంటున్నారు.

-పోతరాజుల గావుకేకలు...భోనాలతో నృత్యాలు...మహాజాతరను పురస్కరించుకుని నిర్వహించే బండ్ల ఊరేగింపును పురస్కరించుకుని ఎడ్ల బండ్లకు దేవ మూర్తుల చిత్రపటాలు,కొబ్బరి మట్టలు, చీరలు రవికలు, రంగు రంగు కాగితాలలో అందంగా అలంకరించి బండ్లపై శివసత్తులు శివాలూగతుండగా గంటలతో ఎడ్లు పరుగులు తీస్తుండగా బండ్లు తిరుగురు కార్యక్రమం కన్నుల పండువగా కొనసాగింది. ఎడ్ల బండ్ల ఊరేగింపును తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. శుక్రవారం రాత్రికి భక్తుల తాకిడి అధికం కావడం, ఆదివారం ఉదయం భక్తులు మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**-భోనాలతో ఆకట్టుకునన నృత్యాలు...**

తలపై గండ దీపాలు...బోనాలతో నృత్యాలు, పోతరాజుల గావుకేకలు గుమ్మటాల ఊరేగింపులతో జాతర కిక్కిరిసింది. నెత్తిపై బోనం పెట్టుకునిచేతిలో చర్నకోల పట్టుకుని డప్పు చప్పుల్లకు అనుగుణంగా లయబద్దంగా చేసిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. హైద్రాబాద్ ప్రాంత మహిళలు చేసిన నృత్యాలు యువకులను ఊర్రూతలూగించాయి.

**-కనుల పండువగా బండ్ల ఊరేగింపు...**

జాతరకే ఆకర్షణగా నిలిచే బండ్ల ఊరేగింపు శనివారం ఆంగరంగ వైభవంగా కొనసాగింది. జానపదులు, తమ బండ్లను చీరలు, రవికలు, కొబ్బరి మట్టలు, దేవతామూర్తుల చిత్రపటాలు, రంగు రంగుల మెరుపు కాగితాలు, గాలి దిమ్మ కాలతో అలంకరించారు. వాటిపై వేప కొమ్మలు చేతపట్టుకున్న శివభక్తులు శివాలుగతుంగా గంటల చప్పుళ్లతో ఏడ్లు పరుగులు తీశాయి. అనధిగా వస్తున్న ఆచారం ప్రకారం పాపన్నపేట సంస్థానాదీశుల బండికి ఆలయ అధికారులు స్వాగతం పలుకగా బండి ముందు డప్పుచప్పుళ్లకు అనుగుణంగా వందలాది మంది యువకులు చిందులు వేయగా దుర్గమ్మ తల్లికి జై అంటూ లక్షలాది మంది భక్తులు ఏడుపాయల గుట్టలు ప్రతిధ్వనితో సంస్థానాధీశుల బండి వెనుక సుమారుగా 110 బండ్లు ఊరేగింపు కొనసాగింది. మెదక్ డిఎస్‌పి డాక్టర్ రాజేశ్, ఆర్‌డిఓ రమాదేవి బండ్ల ఊరేగింపును అనుక్షణం పర్యవేక్షించారు.

**-ఆకట్టుకున్న కళా ప్రదర్శన...**

జాతర ఉత్సవాల్లో భాగంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళా ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కళాకారులు జానపద సంస్కృతి అద్దం పట్టే విధంగా పాట రూపంలో నృత్యాలు చేస్తూ పాడిన పాటలకు భక్తులు కళాకారులను ప్రోత్సాహించే విధంగా ఈలలు వేస్తూ నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు. కార్యక్రమ ప్రదర్శన ప్రత్యేక అధికారి ఇంచార్జి డిపిఆర్ఓ రాంచందర్ రాజ్ సేవలు అందించారు.

**-దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే, చైర్మన్...**

వనదుర్గామతను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలు శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, చైర్మన్‌లను ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఈఓ మోహన్‌రెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు అనంతరం శాలువాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఎడ్ల బండ్ల ఊరేగిపు కార్యక్రమంలో జిల్లా నాయకులు శెట్టి శ్రీకాంత్, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, నాయకులు కిషన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుంకరి కిష్టయ్య, భూమగౌడ్, రవీందర్‌గౌడ్, నరగౌడ్, లక్ష్మాగౌడ్, శంకరయ్యగౌడ్ పాల్గొన్నారు.

**-భారీ బందోబస్తు...**

ఏడుపాయల జాతరను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. 1100 మంది పోలీసులతో పాటు 220 సీసీ కెమెరాల మధ్య డేగ కన్నుతో నిఘా ఏర్పాటు చేశారు. మెదక్ ఎస్పీ బాలస్వామి ఎప్పటికి అప్పుడు జాతరను పర్యవేక్షిస్తూ వచ్చారు.

**-నేడు రథోత్సవం...**

ఏడుపాయల జాతర చివరి ఘట్టమైన ఆదివారం రథోత్సవం కార్యక్రమం జరుగనుంది. రంగు రంగు పూలతో విద్యుత్ దీపాలతో రథాన్ని అలంకరించి రథోత్సవ కార్యక్రమం ఆదివారం రాత్రికి కొనసాగనుంది. రథం గోలి నుంచి అమ్మవారి ఆలయం వరకు రథోత్సవం కార్యక్రమం నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## మల్లన్న స్వామి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్**



మల్లన్న స్వామి దర్శనం చేసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, మార్చి 9, ప్రభాతవార్త:**

మల్లన్న స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉండాలని కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. జిన్నారం మండల పరిధిలోని కొడకంచి ఉట్ల గ్రామాల్లో నిర్వహించిన మల్లిఖార్జున స్వామి జాతర మహోత్సవాలకు ఆయా గ్రామ ప్రజల ఆలయ నిర్వాహకులు నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిధులుగా హజరై స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమవేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు, జాతర మహోత్సవాలు గ్రామస్తుల మధ్య ఐకమత్యం వెల్లివిరుస్తుందని, తెలిపారు. మల్లన్న స్వామి కృపతో రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ జనాబాయి, నరేష్, మహేందర్‌రెడ్డి, మహేష్, ప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆంజనేయులు యాదవ్, మల్లేష్, వెంకటేష్,ఎల్లేష్, వెంకటేష్, బిక్షపతి, వెంకటేష్,సురేష్, మల్లేష్ జాతర నిర్వాహకులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

**చేర్యాల (మద్దూరు), మార్చి 9, ప్రభాతవార్త**



ఇసుక ట్రాక్టర్లను చూపిస్తున్న టాస్క్‌ఫోర్సు అధికారులు, పోలీసులు

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సిద్దిపేట టాస్క్‌ఫోర్క్ అధికారులు, మద్దూరు పోలీసులు శనివారం తెల్లవారు జామున పట్టుకున్నారు. మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామ శివారులో నెంబర్ ప్లేట్లు లేని రెండు ట్రాక్టర్లు శనివారం తెల్లవారు జామున అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అధికారులు దాడులు నిర్వహించి రెండు ట్రాక్టర్లను పట్టుకును మద్దూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కడైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్దశంకరంపేట, మార్చి9 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శినవారం పెద్దశంకరంపేటలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో శనిగలు, పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. రైతులకు కనీస మద్ధతు ధర కల్పించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎక్కడైనా అన్యాయం జరిగితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో శనిగల మద్ధతు ధర్వ క్వింటాలుకు రూపాయలు 5440, పొద్దుతిరుగుడు మద్ధతు ధర రూపాయలు 6780 చెల్లించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యంలో రైతుల వద్ద నుండి తరుగు ఎక్కువగా తీసుకున్నారని, ప్రస్తుతం అలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ డీఎం క్రాంతి, ఏడీఏ రాంప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ సంజీవరెడ్డి, పీఏసీఎస్ సీఈవో రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్, నాయకులు నారాగౌడ్, రాజేందర్‌గౌడ్, జనార్ధన్, పెరుమాళ్ గౌడ్, ఆయా గ్రామాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం : మంత్రి దామోదర్ రాజనర్సింహా



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా



వట్‌పల్లిలో వెంకట కాజా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

**అల్లాదుర్గం, మార్చి 9, ప్రభాతవార్త:**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందచేస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు చేసిన ప్రతి హామిని అమలు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని గౌతాపూర్ నుంచి గొర్రెకల్ వరకు 1 కోటి 30లక్షలతో మెటల్‌రోడ్డు, పల్వట్ల గ్రామంలో 2 కోట్ల 60 లక్షలతో వట్‌పల్లిలో 11 కోట్ల 20 లక్షలతో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌లతో కలిసి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు జడ్పీటిసి సభ్యులు పత్రి అపర్ణ శ్రీకాంత్, ఎంపిపి అధ్యక్షులు పత్రి కృష్ణవేణి నరసింహులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి, నాయకులు సంగారెడ్డి, రాజేంద్రరావు, శ్రీకాంత్‌రెడ్డి, రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, పోలీస్ చంద్రశేఖర్, తిరుపతి శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## 14న మెదక్‌కు మందకృష్ణ మాదిగ రాక

**-ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి మాదిగ**



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి మాదిగ

**వెల్దుర్తి, మార్చి9 ప్రభాతవార్త:**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నెల 14న జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణానికి వస్తున్నారని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాదగిరి మాదిగ, జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి, మహిళా సమైఖ్య జిల్లా అధికార ప్రతినిధి శోభ, విద్యార్థి సమైఖ్య జిల్లా అధికారి ప్రతినిధి వినోద్ కుమార్‌లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో ఎమ్మార్పీఎస్ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యనరకమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరమేష్, విశాల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న భక్తులు



స్వామి వారిని దర్శించుకుంటున్న మహారాష్ట్ర భక్తులు

**కొమురవెల్లి, మార్చి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని మహారాష్ట్ర చెందిన 300 భక్తులు శనివారం దర్శించుకున్నారు. లాతూర్, నాందేడ్, పర్బని వివిధ జిల్లాలకు చెందిన భక్తులు వారు స్వంత ఖర్చులతో దేవాలయం వద్ద నిర్మించుకునే మహారాష్ట్ర భవన్ స్థల పరిశీలన చేసిన అలయ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి వచ్చే యేడాది మహాశివరాత్రి వరకు మహారాష్ట్ర భవన్ నిర్మాణం పూర్తి చేస్తామని భక్తుల ప్రతినిధి బాలాజీ తెలిపారు.

## మహిళల త్యాగాలు వెలకట్టలేనిది



డాక్టర్లను సన్మానిస్తున్న స్వేరోస్ ఇంటర్నేషనల్ గురుకుల పేరెంట్స్ కమిటీ ప్రతినిధులు

**సిద్దిపేట రూరల్, మార్చి 9, ప్రభాతవార్త:**
సమాజంలో మహిళల త్యాగాలు వెలకట్టలేమని గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్‌జిల్లా ఇంచార్జి మెట్ల శంకర్ అన్నారు. శనివారం స్వేరోస్ ఇంటర్నేషనల్ సిద్దిపేట జిల్లా కమిటీ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ సంయుక్త అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వైద్యరంగంలో సేవలందిస్తున్న శ్రీనివాస అర్థోపెడిక్ అసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ సముద్రాల దుర్గా, ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ మాధవిలను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. జిల్లాలోని గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వైద్య సేవలందిస్తున్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలేటీ బాబు, ఉపాధ్యక్షులు ఎడ్ల ప్రవీణ్‌కుమార్, సహాయ కార్యదర్శి భరత్‌కుమార్, గురుకులాల పేరెంట్స్ కమిటీ జిల్లా అధ్యక్షులు గాజుల బాబు, మంద జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



నాగల్‌గిద్దలో శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**నాగల్‌గిద్ద, మార్చి 9, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం భక్తులు ఉపావాస దీక్షలు ఉంచి సాయంత్రం వేళలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామ వారి సన్నిదిలో ఉపవాస దీక్షలకు విరామం కల్పించారు. గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం రాత్రికి పడరిపూర్‌కు చెందిన రాజు మహారాజన భక్తులకు కీర్తనలు, ప్రవచనాలు చేశారు.

**మెదక్ పార్లమెంట్ స్థానం నుండి పోటీకి**

## ఆర్ఎస్‌పి మద్దతు కోరిన బీరయ్య యాదవ్

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 9: ప్రభాతవార్త:**
మెదక్ పార్టమెంట్ స్థానానికి పోటీ చేయడానికి తమవంతు బద్దతు ఇవ్వాలని బిఎస్‌పి రాష్ట్రశాఖ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరినట్లు సంగారెడ్డి బిఆర్ఎస్ నాయకులు బీరయ్య యాదవ్ శపివారం తెలిపారు. పార్టీకార్యాలయంలో కలిసి తన అభ్యర్తిత్వానికి మద్దతు ఆవ్వాలని కోరగా, ఆయన సానుకులంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే పలు సంఘాల నాయకులు, వివిద పార్టీల నాయకులతో మద్దతు కోరగా సానుకూలంగా స్పందిచారని అన్నారు.

## మాజీ మంత్రి వ్యాఖ్యాలు హాస్యాస్పదం : టిపిటిఎఫ్

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 9: ప్రభాతవార్త:**
ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మొదటితేదినే జీతాలు చెల్లించడంపై మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యాలను టిపిటిఎఫ్ సంగారెడ్డి జిల్లా ఖండించింది. జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనుముల రాంచెందర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగస్వాములైన ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం ప్రభుత్వం బాద్యత. అంతే కాని రైతు బందు అపి జీతాలు చెల్లించాలరనడం హస్యాస్పదమని అన్నారు. గత ప్రభుత్వ హయంలో పదిహేనవ తేదివరకు జీతాలు అందని పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. సమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రసాయన పరిశ్రమలో కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు

**-ప్రభుత్వ,ప్రవేటు రంగంలో సంయుక్త ప్లాంట్ ఏర్పాటు**

**-రాష్ట్ర వైద్యా,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**



వ్యర్థ జలాల శుద్ది కర్మగారాన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**పటాన్‌చెరు, మార్చి 9, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుతో పాటు కాలుష్య నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలాంర పారిశ్రామిక వాడలో 104.24 కోట్ల రుపాయలతో నిర్మించిన ( కామన్ ఎఫెలుంట్ ట్రిట్‌మెంట్)వ్యర్థ జలాల శుద్ది కర్మగారాన్‌ను శనివారం రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖలతో కలిసి ప్రారంభించారు. పాశమైలారం పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదాల నివారణ కోసం పారిశ్రామిక వేత్తలుగా సొంతంగా ఏర్పాటు చేసిన 3 ఫైర్ స్టేషన్‌లను ప్రభుత్వ ఆదీనంలో చేసుకొని అదనపు సిబ్బందిని నియమించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పారిశ్రామిక వేత్తలు చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పరిశ్రమల సహకరాంతో పీపీపీ భాగస్వామ్యంతో నిర్మాణం, కాలుష్య నియంత్రణ మండలితో ఒప్పందం కుదుర్చుకున్న రాంకీ ప్రవేటు సంస్థ, ఫార్మా కేమికల్ రసాయనాలు తయారు చేసే సుమారు 60 రసాయ పరిశ్రమల ఏర్పాటుతో కాలుష్య నియంత్రణను సామాజీక భాద్యతగా తీసుకొని కాలుష్య నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం, ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, గౌత్‌రెడ్డి, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, పి మధుసుధన్, శ్యాం సుందర్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా స్త్రీలు ముందుకు వచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

**-జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ**



జిల్లా పరిషత్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్‌ను సత్కరిస్తున్న పిఆర్‌టియు నాయకులు

**సిద్దిపేట రూరల్, మార్చి 9, ప్రభాతవార్త :**
ఎక్కడ మహిళలు పూజించబడుతారో అక్కడ దేవతలు తిరుగుతారని నమ్మే భారతదేశంలో మనం పుట్టడం సంతోషంగా ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజా శర్మ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో శనివారం పిఆర్‌టియు టిఎస్ అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలని అప్పుడే తన కుటుంబాన్ని సైతం ఆరోగ్యంగా కాపాడుకుంటుందన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు ముందుకు వచ్చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళ ఉద్యోగులు రెండు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగ, కుటుంబ బాధ్యతలను మహిళ ఉద్యోగులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు మాట్లాడుతూ పురుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలలో ముందుకు రావాలన్నారు. పిఅర్‌టియు టిఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, విజయ్‌లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యా రంగ సమస్యలను పరిష్కరించడానికి పిఅర్‌టియు నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనేక జీవోలు సాధించడంలో పిఅర్‌టియు పోరాట ఫలితం ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళా ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మెమోంటోలను అందించారు. ఈ మధ్య కాలంలో 5 ఉద్యోగాలను సాధించిన మృణాళిని పిఅర్‌టియు అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సులను శాలువాలతో సత్కరించారు. సమావేశంలో పిఅర్‌టియు నాయకులు పంతం వెంకటరాజం, రజిత, సురేందర్‌రెడ్డి, ముక్తేశ్వరీ, సుజాత, రమ, మాలతి, మాధవి, అరవింద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం : సిఐ అశోక్ కుమార్



క్రీకెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న సి.ఐ.అశోక్ కుమార్

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 9: ప్రభాతవార్త:**
క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు క్రమశిక్షణ ఆలవడుతుందని సంగారెడ్డి రూరల్ సి.ఐ.అశోక్ కుమార్ అన్నారు. శనివారం సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న పిపిఎల్ సీజన్ 4, క్రీకెట్ టోర్నమెంట్‌ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅథితిగా హజరై మాట్లాడుతూ విధ్యార్థులు, యువకులు చదువులతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడలలో గెలవు, ఓటములు సహజమని, వాటిని క్రీడస్పూర్థితో తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఇలాంటి క్రీకెట్ టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమని సి.ఐ.అశోక్ కుమర్ అన్నారు. నిర్వాహకులు మున్సిపల్ కౌన్సిలర్ పొన్న రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ టోర్నమెంట్‌లో 32 టీమ్‌లు పాల్గొంటున్నాయని అన్నారు. ఇదీ నాలుగవ సీజన్ టోర్నమెంట్ అన్నారు. విజేతకు లక్షరుపాలు, రన్నర్‌కు యాభైవేలు నగదు బహుమతులు ఇస్తామని అన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పొన్న శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సి.ఐ.అకోక్‌కుమార్ బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు.

# దుర్గమాతా జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతరెడ్డి



.పెద్దచింతకుంటలో కొనసాగుతున్న దుర్గమాతా జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతరెడ్డి, మాజీ సర్పంచ్ శివకుమార్ తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 9 .ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలో శ్రీ దుర్గామాతా జాతర ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ జాతర ఉత్సవాల్లో బాగంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగవైబవంగా నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతర ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి ని గ్రామ మాజీ సర్పంచ్ గుండెశివకుమార్ శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, మాజీ ఉప సర్పంచ్ కడారి నాగరాజు వార్డు సభ్యులు మల్లేషం, ప్రసాద్, గ్రామస్తులు బిక్షపతి గౌడ్, యాదాగౌడ్, ప్రభుగౌడ్, మాణయ్య, అంజయ్య, దుర్గేశ్, సుధాకర్‌చారి, విజయ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
దుర్గామాతకు ప్రత్యేక పూజలుమండల పరిదిలోని పెద్దచింతకుంట గ్రామంలో ప్రారంభమైన శ్రీ దుర్గామాత జాతర శనివారం ప్రారంభమయ్యింది. ఈ మేరకు ఈ జాతర ఉత్సవాలకు బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాల్దాస్ అరవింద్‌గౌడ్, బాలరాజు, నాగేశ్, దుర్గేశ్, నరేశ్, లక్ష్మణ్ గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్



నర్సాపూర్ మున్సిపల్ పరిదిలోని 9 వ వార్డులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్ ,మార్చి 9 .ప్రభాతవార్త:**
నర్సాపూర్ మున్సిపల్ పరిదిలోని 9 వ వార్డులో శనివారం నర్సాపూర్‌మున్సిఫల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పర్యటించి పలు అభివృద్ధి పనలును పరిశీలించారు. ఈకాలనీ ఎంట్రెన్స్ వద్ద మంచి నీటి పైప్ లైన్ మరమ్మత్తులను పరిశీలిస్తు సదరు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కాలనీలో తిరిగి కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఈ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అ దేవిదంగా ఈ పనులు నాణ్యతగా ఉండేవిదంగా చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రయంలో ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ భూపాల్, వినీత్‌రాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**నర్సాపూర్ రూరల్, మార్చి 9, ప్రభాతవార్త:**
విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి మాడాపూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ పుష్పరాజ్‌తెలిపిన వివరాల ప్రకారం.....ఇదే గ్రామానికి చెందిన బిక్షప తి(40) తనకున్న భూమిలో వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉద యం తన వ్యవసాయ పోలం వద్దకు వెళ్లగా సర్వీస్ వైరు తెగిపడి కింద పడటంతో ఆ సర్వీస్ వైరును తిసి పక్కన వేసే క్రమంలో విద్యుత్ షాక్ కోట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అక్కడే ఉన్న కొడుకు చరణ్ భార్య నర్సమ్మకు సమాచారం అందివ్వగా సంఘటన స్థలానికి వెళ్లి బిక్షపతిని ఆసుపత్రికి తిసుకెల్తుండగా మార్గమద్యలో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై భార్య నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృ తునికి కొడుకు చరణ్‌లు ఉన్నారు.

## గోశాల సేవా సమితి నూతన కార్యవర్గం ఏర్పాటు

**తాండూరు, మార్చి 9, ప్రభాతవార్త:** తాండూరు గోశాల సేవా సమితి 2024-26కు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా పట్లోళ్ల బాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వినోద్‌కుమార్ జైన్, ప్రధాన కార్యదర్శిగా కోట్టిక కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మన్మోహన్ సారడా, లింగదల్లి రవికుమార్, సహాయ కార్యదర్శి కిషోర్ పటేల్, సిరిగిరిపేట్ రమేష్‌కుమార్, కోశాధికారి సంజయ్ సారడా, లీగల్ అద్వ యిజర్ పంజుగుల గుండప్ప, కార్యవర్గ సభ్యులుగా శెట్టి రమేష్, గోపా లక్రిష్ణ బాగ్రే, వేణుగోపాల్‌రెడ్డి, ఓంప్రకాష్ సోమాని, మల్లికార్జున, పటేల్ విజయ్‌కుమార్, నరేందర్‌గౌడ్, విష్ణురామ్ చౌదరి, బాలాజీ వెంకట్‌లను నియమించారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని గోశాల సేవా సమితి అధ్యక్షులు పట్లోళ్ల బాల్‌రెడ్డి తెలిపారు.

## సిసి రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

**వవాబుపేట, మార్చి 9, ప్రభాతవార్త:** సిసిరోడ్డు నిర్మాణంలో విధిగా నాణ్యత పాటించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంటయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని ఎత్రాజ్‌పల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో సరైన నాణ్యత పాటించినప్పుడే నిధులకు సార్థకత లభిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు పదికాలాల పాటు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. అధికారులు సహితం నాణ్యతత పట్ల రాజీలేకుండా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వట్టిమీనపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి నాయకులు మహేందర్ వెంకట్ యాదగిరి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**చౌడాపూర్ మార్చి9, ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినం సంద ర్భంగా మండల పరిధిలోని మందిపాల్ ఓంకారేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీ పార్వతి పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వ హించారు. శుక్రవారం రాత్రి ఎదురుకోలు కార్యక్రమం అనంతరం శివపా ర్వతుల కళ్యాణం, ఆలయ అర్చకులు రాజశేఖర్, ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శివరాత్రి ఉత్స వాల్లో రాష్ట్ర వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షుడు వెన్న ఈశ్వరప్ప దంపతులు, ఉత్సవ నిర్వాహకులు శివ శంకర్, మండల వీరశైవ సంఘం సభ్యులు, గ్రామస్థులు, భక్తులు, పాల్గొన్నారు.

## ఔత్సాహికులకు మంచి అవకాశం కల్పిస్తుంది

శామిర్‌పేట మార్చి9, ప్రభాతవార్త : టెక్ బ్రాండ్, నథింగ్ తమ ప్రత్యేకమైన ద 100 డ్రాప్స్‌ను నగరంలో శరత్ సిటి కాపిటల్ మాల్‌లో ప్రారంభమైందని ప్రకటించింది. క్రోమాతో వ్యూహాత్మకమైన భాగస్వామ్యంతో నథింగ్ ఫోన్ -2(ఎ) 6 నుండి 9వరకు ఆరంభించింది. .ఔత్సాహికుల కోసం ఇది ప్రత్యేకమైన అవకాశం అని వెల్లడించింది.

## బివిఆర్‌ఐటి లో ముగిసిన ఈ బాజా విద్యుత్ వాహనాల పోటీలు

**-ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న విష్ణు విధ్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు**

**నర్సాపూర్ ,మార్చి 9 .ప్రభాతవార్త:**
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్‌ఐటి కళాశాలలో గత నాలుగు రోజులుగా కొనసాగిన ఈ బాజా విధ్యుత్ వాహనాల పోటీలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి విష్ణు విధ్యాసంస్థ ల చైర్మన్ కె.వి.విష్ణురాజు మఖ్య అతిథిగా పాల్గొని విజేతలైన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ విధ్యుత్ వాహనాల పోటీలుఈ బాజా సైఇండియా 2024 యొక్క 17 వ ఎడిసన్ విష్ణు మోటార్స్ సహకారంతోనర్సాపూర్ బివిఆర్‌ఐటి క్యాంపస్‌లో జరిగాయి. ఈ పోటీల్లో దేశంలోని 18 రాష్ట్రాల నుండి 70 జట్లు 2400 మంది విధ్యార్థులు పాల్గొన్నారు. గత మూడు రోజులుగా ఈ పోటీలు రవత్తరంగా కొనసాగగా శనివారం ఫైనల్స్ పోటీలు రిగాగాయి, ఈఫైనల్స్ పోటీల్లో 47 బగ్గీలు పాల్గొని తలపడ్డాయి, ఈమేరకు ఈ పోటీల్లో మొదటి బహుమతి డివై పాటిల్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ ఆకుర్ధి మహారాష్ట్ర కు రాగా రెండవ బహుమతి పింప్రీ చించ్వాడ్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కు వచ్చింది కాగా మూడవ బహుమతి శ్రీవిష్ణు ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్ భీమవరం దక్కింది. ఈమేరకు ఈపోటీల్లో గెలుపొందిన వారికి 1,25,000 నగదు బహుమతులు గెలుచుకున్నారు.. ఈ బహుమతులు శ్రీవిష్ణు విధ్యా సంస్థల చైర్మన్ కె.వి.విష్ణురాజు చేతుల మీదుగా విజేతలైన వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఈ బాజా విధ్యుత్ వాహనాల రేసన పోటీలను నర్సాపూర్‌లోని బివిఆర్‌ఐటి కళావాలలో నిర్వమించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికి ఈ సందర్బంగా దన్యావాదలు తెలియజేవారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డైరక్టర్ అఫ్ ఇండస్ట్రీస్ రిలేసన్స్ సతీష్ చంద్రపరుచూరి, డాక్టర్ కెవి రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మనోనీత్ సింగ్, డిజిఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అశోక్‌రెడ్డి . సురేశ్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ కార్మికుడి మృతి

**-మూడుకు చేరిన కోవాలెంట్ ప్రమాద మృతులు**

**హత్నూర మార్చి 9: ప్రభాతవార్త:**
హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామపరిధిలోని కోవాలెంట్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికుడు చికిత్స పోందుతూ, మృతి చెందాడని హత్నూర ఎస్.ఐ.సుభాష్ తెలిపారు. ఈప్రమాదంలో మృతిచెందిన వారి సంఖ్య మూడుకు చేరింది. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కార్మికులు కాలిన తీవ్ర గాయాలతో చికిత్సపొందుతుండగా .శుక్రవారం సాయంత్రం జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఫాదర్ మారండి(35)మృతి చెందాడని, శనివారం పోస్టుమార్టం నిర్వహించి శవాన్ని మృతుని బందువులకు అప్పగించామని అన్నారు. కోవాలెంట్ పరిశ్రమలోని డిబ్లాక్‌లో జరిగిన ప్రమాదంలో హత్నూర గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ చికిత్స పోందుతూ బుదవారం మృతి చెందాడు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు లాల్ బాబు తూరీ(37) చికిత్స పోందుతూ గురువారం మృతి చెందాడు..మరో కార్మికుడు స్వాధీన్ రాజామాల్ చికిత్స పోందుతున్నాడు.

**పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని**

## భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**కేశంపేట, మార్చి9, ప్రభాతవార్త :** పాలమూరు పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కూడా వీరేశం అన్నారు. ఈ సంద ర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతర ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నిర్ణయించిన పార్లమెంట్ సభ్యుడిని అధిక మెజార్టీతో గెలిపించాలని అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామ స్థాయినుంచి మండల స్థాయివరకు అన్నివిభాగాలు మహిళ విభాగాలు, యువజన విభాగాలు అనుబంధ సంస్థలు అన్ని ఏకమై భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ అభ్యర్థిగా చల్లా వంశీచందర్‌రెడ్డిని నియమించిన సందర్భంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రాహుల్‌గాంధీ ఏఐసిసి అధ్యక్షులు కార్గే కేపి వేణుగోపాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ ఇన్‌చార్జి దీపదాస్ మున్సిలకు కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేశంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు జగదీశ్వర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలాగమొని గిరి కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీదర్‌రెడ్డి మండల బిసికమిటీ అధ్యక్షుడు రావుల పెంటయ్య ముదిరాజ్ కేశంపేట సోషల్ మీడియా ఇన్‌చార్జి వన్నాడ మనోహర్ గౌడ్ కొత్తపేట గ్రామ యూత్ అధ్యక్షుడు శ్రీదర్ కృష్ణ కాకునూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కోదూరు శ్రీశైలం రాములు పరత్వాలు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి ఉద్యోగులకు ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించటం పట్ల హర్షం

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త** ఆర్టీసి ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ప్రకటించినందుకు హకీంపేట్ ఆర్టీసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసి ఉద్యోగులు కొన్నేళ్ల నుంచి ఎదురుచూస్తున్న 50శాతం బాండ్ డబ్బులు, 2017 పిఆర్‌సి 21శాతం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఆర్టీసి సంస్థ మేనేజింగ్ డైరక్టర్ సజ్జనార్‌కు హకీంపేట్ ఆర్టీసి డిపో టిఎంయు కార్యదర్శి గోపు శ్రీనివాస్, డిపో ఆర్టీసి ఉద్యోగులు హర్షం వ్యక్తం చేసి దన్యవాదాలు తెలియజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి ఉద్యోగులను ఆదుకుంటున్నందుకు వారికి దన్యవాదాలు తెలిపారు. ఎంపి ఎన్నికల తరువాత ఆర్టీసిని విలీన అపాయింట్‌మెంట్‌డే ప్రకటించి 2021వేతన సవరణ జరపాలని టిఎంయు రాష్ట్ర నాయకులు థామస్‌రెడ్డి, ఎఆర్‌రెడ్డి, కమలాకర్‌గౌడ్, డిపో కార్యదర్శి గోపు శ్రీనివాస్, ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు.

## అలియాబాద్‌లో అన్నదాన కార్యక్రమం

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త** మహాశివరాత్రి పండుగ ఉపవాసాల విడుపులను పురస్కరించుకుని వివిధ గ్రామాల్లోని ఆలయాల వద్ద అన్న దాన కార్యక్రమాలను నిర్వహించారు. అలియాబాద్‌లో మహాశివరాత్రి సం దర్భంగ శనివారం ఉపవాసాల విడుపుల తరువాత అన్నదాన కార్యక్రమం జరిగింది. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో శివాల యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. శామీర్‌పేట మండల రైతుబంధు అధ్యక్షులు, అలియాబాద్ మాజీ ఉపసర్పంచు కె.కృష్ణారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అదే విధంగ శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల్లో శివాలయాల వద్ద, పలు ఆలయాల వద్ద అన్నదాన కార్యక్ర మాలను నిర్వహించారు. మహాశివరాత్రి సంద ర్భంగ శుక్రవారం రాత్రి శివాలయాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని జాగ˘రణలు చేశారు. శామీర్‌పేటలోని శివాలయంలో శ్రీభవాని రామ లింగేశ్వరస్వామి కల్యాణోత్సవం, లింగోద్భవ ప్రత్యేక పూజలు, భజనలు కార్యక్రమాలు జరిగాయి. భక్తులు భారీ సంఖ్యలోనే పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేటలోని శ్రీసాయిబాబా శ్రీసాయిముక్తిధామంలో మహాశివ రాత్రి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, శుక్రవారం రాత్రి భజనలు, జాగరణ కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో భక్తులు పాల్గొని శ్రీలింగోద్భవ పూజా కార్యక్రమం తరువాత శ్రీస్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు.

## రేడీమిక్స్ ప్లాంటు తొలగించాలని గ్రామస్తుల ధర్నా

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 9, ప్రభాత వార్త:** జనవాసాల మధ్యన ఉన్న రేడీమిక్స్ ప్లాంటును తొలగించాలని కోరుతూ మండలంలోని కాచవాని సింగారంలో కాలనీవాసులు శనివారం ధర్నా నిర్వహించారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలోని కాలనీల మధ్యన రేడీమిక్స్ ప్లాంటు ఉండటంతో దుమ్ముధూళి అధికంగా వెలువడుతుండటంతో తమ నివాస గృహాలు ధూమ్ముతో నిండిపోతున్నాయని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై మండల రెవెన్యూ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీవాసులు చేపట్టిన ఆందోళనకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం

శామిర్‌పేట మార్చి9, ప్రభాతవార్త : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఫర్ స్టార్టప్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో వ్యాపార దక్షతకు సంబంధించిన అంశాలు, సమస్యలపై కిరణ్ మజుందార్ షా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఇది టాటా ప్లే చందాదారులందరికి ఉచితం ప్రకటనలతో కూడిన కార్యక్రమంలో టాటా ప్లే భాగస్వామ్యం, ఎఫ్‌టిసి ట్యాలెంట్‌తో కలిసి సునీల్ శేట్టి అందిస్తుంది. ఈ వేదిక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఒక చక్కని ప్రవేశం మార్గం అని తెలిపారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం వినతి



మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి9 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని జంబికుంట ఎన్డీవై కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌కు శనివారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎన్డీవై కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు జి. వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలనీవాసులు, కమిటీ సభ్యులు చైర్మన్‌ను కలిసి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరారు. రానున్న వేసవి నేపథ్యంలో త్రాగు నీటి ఇబ్బంది నుంచి విముక్తి కల్పించాలని, త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని ఈ సందర్భంగా వారు చైర్మన్‌ను కోరారు. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఏఈ సాయి గౌడ్‌కు పైప్ లైన్‌కు కావలసిన ఎస్టిమేషన్ త్వరగా పూర్తి చేసి పనులు చేపట్టాలని ఆదేశించారు. అందుకు కాలనీ కమిటీ సభ్యులు చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షులు రాజయ్య, నవీన్‌గౌడ్, గోపాల్, కోశాధికారి భూపతిగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మల్లేష్ యాదవ్, కమిటీ సభ్యులు సంతోష్, మురళి, శ్రీనివాస్, వినయ్, బేతయ్య, రమేష్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాటా శ్రీనివాస్‌గౌడ్ దంపతులు



మల్లికార్జున స్వామి దేవాలయంలో కాటా శ్రీనివాస్‌గౌడ్ దంపతులు

**అమీన్‌పూర్, మార్చి9 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగుట్ట శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ దంపతులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు కాటా శ్రీనివాస్‌గౌడ్ దంపతులకు ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతకు, విశ్వాసానికి, త్యాగానికి ప్రతీకగా ఉపవాస దీక్షలతో, జాగారాలతో శివ రాత్రి పండుగను హిందువులు జరుపుకుంటారని, సృష్టిలయ కారునిగా శివుడిని భక్తి భావాలతో కొలుచుకుంటారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలకు, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు ఆ మహా శివుడు ఆయురారోగ్యాలను, సుఖసతోషాలను ప్రసాదించాలని పరమ శివుడిని కోరుకున్నానని కాటా శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 14న మందకృష్ణ మాదిగ రాక



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి9 ప్రభాతవార్త:** ఈ నెల 14న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణానికి రానున్నారని ఎమ్మార్పీఎస్ సీనియర్ ఇంచార్జి లింగపల్లి శ్రీనివాస్, చెట్లపల్లి యాదగిరి, మురళి, యువజన జిల్లా నాయకులు బాలరాజ్ మాదిగ, రవి, సంజీవులు, కిరణ్, ప్రవీణ్, శేఖర్, సతీష్, ప్రభాకర్‌లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మెదక్ పట్టణంలోని ద్వారకా ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 14న మెదక్ పార్లమెంటరీ స్థాయి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం అయ్యేలా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రణాళికలు, విధి విధాన నిర్ణయాలు తీసుకుంటారని వారు తెలిపారు. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం వారికి అందకుండా వడ్ల రూపంలో ప్రక్కదారి పడుతున్నాయని, దీనికి రైస్‌మిల్లుల యజమానులే కారణమని అన్నారు. జిల్లాలో మొత్తం 24 రైస్ మిల్లర్లు రూ.56.71 కోట్ల ధాన్యాన్ని స్వాహా చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యాన్ని అడ్డగోలుగా దోపిడీ చేసిన రైస్‌మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తునికల తండాలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ



తునికల తండాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ

**కంది, మార్చి 9, ప్రభాతవార్త:** మండలంలోని తునికల తండాలో శనివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమం బంజారా ఎంప్లాయిస్ తునికల తండా, ఎస్‌సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా కమిటి సౌజన్యంతో తండా అధ్యక్షులు వాలయనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా హైకోర్టు న్యాయవాది డాక్టర్ కదిరే కృష్ణ హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ సూచించిన అడుగు జాడల్లో పయనిస్తూ అంబేద్కర్ కల్పించిన హక్కులు సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పులిమామిడి రాజు, ఉపాధ్యాయ సంఘం నాయకులు కొంగల వెంకట్, రాజు రాథోడ్, ముకమ్, రాజు రాథోడ్, ప్రకాష్ రాథోడ్, ప్రేమనందం, బుచెంద్ర మాది, అంబర్సింగ్, పూల్సింగ్, జైపాల్‌నాయక్, మల్లికార్జున్, మారుతి, రాజు, కుర్రి చంద్రశేఖర్, పంబళ్ల దుర్గా ప్రసాద్, దుర్గయ్య, చవాన్ సుభాష్ సింగ్, కెంపుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తెలంగాణను భ్రష్టు పట్టించింది : ఎమ్మెల్యే సంజీవరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్దశంకరంపేట, మార్చి9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రియాం కాలనీలో 50 లక్షల రూపాయలతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి 8 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిందని విమర్శించారు. గృహలక్ష్మి, దళితబంధు పథకాల క్రింద వేల కొద్ది ప్రొసీడింగ్స్ ఇచ్చిన గత ప్రభుత్వం ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలపై అఫిడవిట్‌లు ఇచ్చిన కాంగ్రెస్ అభ్యర్థులపై కేసులు వేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కేసులకు భయపడేది లేదని, ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామన్నారు. తమ ప్రభుత్వం ఖర్చులు తగ్గిస్తూ బడ్జెట్‌ను సమకూర్చుకొని ఆరు గ్యారెంటీలను అమలు చేసే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. గతంలో జరిగిన నారాయణఖేడ్ ఉప ఎన్నికల్లో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. నారాయణ ఖేడ్‌లో మినీ ట్యాంక్‌బండ్, మహిళా పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు, జాతీయ బ్యాంకు, కౌలాస్ నాలా ప్రాజెక్టు, గట్టులింగంపల్లి ప్రాజెక్టులు ఎక్కడ వేసి గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే హక్కు ఏ ఒక్క బీఆర్ఎస్ నాయకుడికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు మధుసూదన్, మాజీ సర్పంచి సత్యనారాయణ, నాయకులు దానంపల్లి నారాగౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, రాజేందర్ గౌడ్, పెరుమాళ్‌గౌడ్, సంగమేశ్వర్, జనార్ధన్, గంగారెడ్డి, భానుగౌడ్ తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగలా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణం దృశ్యం

**అమీన్‌పూర్, మార్చి9 ప్రభాతవార్త:** బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహా శివరాత్రి పురస్కరించుకొని శనివారం వీర శైవ ఆగమ పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వేలాది మంది భక్తుల సమక్షంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగలా జరిగింది. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మూడవ రోజు మహోత్సవంలో భాగంగా ఉదయం నిత్య పూజలు, స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి శ్రీ లలిత సహస్ర పారాయణం, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం స్వామి వారికి రథోత్సవం, రాత్రి హారతి, మంత్ర పుష్పం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు, వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ దంపతులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తులసిరెడ్డి దంపతులు, ఆలయ వార్డుల కౌన్సిలర్లు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్, స్థానిక నాయకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ పార్థివేశ్వరాలయంలో అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 9 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లోని శ్రీ స్వయంభు పార్థివేశ్వరస్వామి దేవాలయంలో శనివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు హాజరయ్యారు. వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నదాన కార్యక్రమ నిర్వహణకు రూ.51వేల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చేతిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మహా శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు వేల సంఖ్యలో స్వామి వారిని దర్శించుకుంటున్నారని, ఈ సంవత్సరం శివరాత్రి రోజు సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. పార్థివేశ్వరస్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని, భక్తుల కోరికలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ప్రజ్ఞాపూర్‌లో స్వయంభువుగా వెలసిన పార్థివేశ్వరస్వామి అత్యంత మహిమ గల స్వామి అని భక్తులు నమ్మకంతో దర్శించుకొని పూజలు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు వెయ్యి మంది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పొద్దుటూరి విశ్వనాథం, కుర్రె సాయిరెడ్డి, సూర ఆంజనేయులు, పొద్దుటూరి భాస్కర్, పొద్దుటూరి శేఖర్, తుమ్మ శ్రీనివాస్, పొద్దుటూరి నరేందర్, సిహెచ్.వాసుదేవరెడ్డి, చంద నాగభూషణం, అమరాది రమేష్, తుమ్మ నర్సింలు, కొత్త గోవర్ధన్, అమరాది ప్రభాకర్, కొంగల రఘుపతి, తుమ్మ లింగం, స్థానిక కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, ఉప్పల మెట్టయ్య, పంబాల అర్చన శివకుమార్, కొనమైన కన్నాయాదవ్, మామిడి సురేష్‌గౌడ్, కుర్రె మహేందర్‌రెడ్డి, కదుల్ల ఎల్లేశం, గోపిశెట్టి అశోక్, గోపిశెట్టి రవి, కుర్రె కరుణాకర్‌రెడ్డి, చిట్టాపురం రాజు, టెంట్ నర్సింలు, నాగపురి రమేష్, ఎల్ల శ్రీనివాస్, కళ్యాణ్ పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలి

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్



విలేకరులతో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్

**సిద్దిపేట రూరల్, మార్చి 9, ప్రభాతవార్త :** సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని వసతి గృహాలకు ఖజానా నుంచి రావాల్సిన డైట్ బిల్లులను ప్రభుత్వం అమోదించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ కోరారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గత నెల 15 నుంచి మార్చి 7 వరకు జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కాస్మొటిక్, మెస్ చార్జీలు సరిపడాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాలకు డైట్ బిల్లులు గత 9 నెలల నుంచ రాలేదని విద్యార్థులు తెలిపినట్లు తెలిపారు. ఎస్సీ వసతి గృహాలకు రూ. 3 కోట్ల 10 లక్షలు, బీసీ వసతి గృహాలకు రూ. కోటి 80 లక్షలు, ఎస్టీ వసతి గృహాలకు రూ.50 లక్షల 67 వేలు గత సంవత్సరం జూలై నుంచి ఈ యేడు ఫిబ్రవరి వరకు రావాల్సి ఉన్నాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమశాఖల నుంచి ప్రభుత్వం ఖజానా నుంచి బడ్జెట్‌ను అమోదించాలని డిమాండ్ చేశారు. మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. స్వంత భవనాలు లేని వసతి గృహాలకు భవనాలు నిర్మించాలన్నారు. సమావేశంలో నాయకులు సంగెం మధు, రామగళ్ల నరేష్, చిట్యాల శేఖర్, సిద్దుల సుమన్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా కేతకి బ్రహ్మోత్సవాలు



కేతకి ఆలయంలో పూజా కార్యక్రమాలు కొనసాగుతున్న దృశ్యం

**ఝరాసంగం, మార్చి 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలను పురష్కరించుకుని శనివారం ఆలయ ఆవరణలో హోమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు నంది వాహన సేవ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది. నంది వాహన సేవ సందర్బంగా హస్రాలు, వీరభద్ర దండకాలు, కేరళ బ్యాండు, డోలు బాజా సోన్నాయి, తమ్మలి బాజాల మధ్య ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.

**-నేడు అగ్ని దహనం...**

కేతకి బ్రహోత్సవాల్లో భాగంగా ఈ నెల 10వ తారీఖున ఉదయం 4 గంటలకు అగ్ని దహనం, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి కళ్యాణోత్సం, రాత్రి 10 గంటలకు రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శశిధర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఆలయ ఈఓ శశిధర్, నాయకులు హనుమంతరావు పాటిల్, సంతు పాటిల్, కేదార్ చౌతాయి, పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామ భక్తులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, మార్చి9 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉజ్వల గ్యాస్ పైన రూ.100 తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మెదక్ పట్టణంలోని బీజేపీ కార్యలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండె వీణ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వంట గ్యాస్‌పై రూ.100 భారాన్ని తగ్గించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రెడ్డి, సంగీత, ప్రవళిక, ప్రభాకర్, రంజిత్‌రెడ్డి, సతీష్, మధు, లోకేష్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## న్యామతాబాద్‌లో ధరణి సమస్యలపై ప్రత్యేక డ్రైవ్

**న్యాల్‌కల్, మార్చి 9, ప్రభాతవార్త:** మండలంలోని న్యామతాబాద్ గ్రామంలో శనివారం ధరణి సమస్యల నివారణకై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి పాల్గొని ప్రజల నుంచి ధరణి సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు. ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి ప్రజలకు హామి చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, నాయకులు పాల్గొన్నారు.



న్యామతాబాద్‌లో ధరణి ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు

**వెల్దుర్తి, మార్చి9 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని స్థానిక వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ తెలిపారు. వెల్దుర్తి కుడి చెరువు కట్ట వద్ద, బేస్త వాడ, గఫూర్ మడి, పద్మశాలి వాడల్లో సీసీ రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కిష్టాగౌడ్, కాంగ్రెస్ నాయకులు శంకరయ్య, దుర్గాగౌడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, మార్చి 9 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ జైపాల్‌రెడ్డి సొంత నిధులతో ఉచిత వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా శనివారం రాష్ట్ర మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మంచినీరు ప్రతి ఒక్కరికి అవసరమని, దాహం తీర్చే గుణం ఉన్న జైపాల్‌రెడ్డిని అభినందించారు. ప్రజాసేవ చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్, రామకృష్ణారెడ్డి, ముత్యాలు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామి జాతరలో పాల్గొన్న ప్రతాప్‌రెడ్డి



ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**వర్గల్, మార్చి 9 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలలో రాష్ట్ర మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జునస్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్, రామకృష్ణారెడ్డి, ముత్యాలు, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 31 వరకు వెల్‌నెస్‌లో మహిళలకు ఉచితంగా వైద్య సేవలు



విలేఖరులతో మాట్లాడుతున్న వెల్‌నెస్ ఆసుపత్రి యండి డాక్టర్ లాలేష్

**సంగారెడ్డి టౌన్, మార్చి 9, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 31వ తారీఖు వరకు సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిలో వెల్‌నెస్ ఆసుపత్రిలో మహిళలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర లాలేష్ తెలిపారు. శనివారం ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ లాలేష్ మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు (రక్త హీనత, గర్భం కోశం తదితర) ఉచితంగా కన్సల్టేషన్ లేకుండా సదుపాయాలు, సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉచిత క్యాంపులు కొనసాగుతాయన్నారు. జిల్లా మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజింగ్ డైరెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి జనరల్ మేనేజర్ ఎం చిన్న గైనకాలజిస్ట్ అలియా రూబీ, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో పల్లెలు

### -పరమేశ్వరుడికి అభిషేకాలు, భజనలు

**పాపన్నపేట, మార్చి 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆయా గ్రామాలు మహాశివరాత్రి పర్వదినాలను పురష్కరించుకుని పల్లెలు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి. మండల పరిధిలోని మల్లంపేటలో శుక్రవారం అర్ధరాత్రి పరమ శివుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి అధ్యక్షులు చందన ప్రశాంత్‌రెడ్డి పాల్గొని వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు (పంచామృత, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు) నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ప్రశాంత్‌రెడ్డి, శివస్వాములు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

### క్రీడలతోనే శారీరక,మానసీక ఉల్లాసం : ఎస్ఐ నారాయణ గౌడ్



రుద్రారంలో క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎస్ఐ నారాయణ గౌడ్

**చిన్నశంకరంపేట,మార్చి 9,ప్రభాతవార్త:** ఆటలతో మానసీక,శారీరక ఉల్లాసం సాధ్యమవుతుందని స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. శనివారం నాడు మండల పరిధి రుద్రారంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. గ్రామానికి చెందిన క్రికెట్ టీంలు మాత్రమే పాల్గొనాలని నిబంధన ఉండగా, ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 టీంలు పాల్గొన్నాయి. విజేతలుగా నిలిచిన ప్రవీన్ కుమార్ జట్టుకు రూ.10వేల రుపాయలను నిర్వాహకులు అందించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్, నిర్వాహకులు నవీన్, పాశ, ప్రవీణ్, ప్రకాష్, మహేష్, బాలరాజ్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట,మార్చి 9,ప్రభాతవార్త:** మండల పరిధి సూరారంకు చెందిన తాపీ మేస్త్రీ భూపాల్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. బాధిత కుటుంబానికి తాపీ మేస్త్రీ సంఘం నాయకులు రూ.10వేల రుపాయల ఆర్థిక సహాయం అం దించారు.

## బండ్ల ఊరెగింపు



బండ్ల ఊరెగింపు జరుపుతున్న దృశ్యం

**చిన్నశంకరంపేట,మార్చి 9,ప్రభాతవార్త:** శ్రీ సోమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్బంగా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో శనివారం రుద్రాభీషేకం, మంగళ హారతి, అర్చన గుమ్మటాల ఊరెగింపు, హరికథ భజనలు నిర్వహించారు. రుద్రారంలో సంగమేశ్వర ఆలయంలో జలపందిరి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మాజీ సర్పంచి మాట్లాడుతూ ఉత్సవాలకు భజనలు, సకల సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేశామని, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆలయ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు.

## మండల బిజెపి నూతన కార్యవర్గం

### -ఆయా మోర్చాల అధ్యక్షుల నియామకం



మండల బిజెపి నూతన కార్యవర్గంను సన్మానస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, మార్చి 9, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని మండల అధ్యక్షులు యాదగిరిప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా కాల రాములు, శంకూరి సుదీర్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మరువెల్లి సాయిలు గౌడ్, పురం సంతోష్, కార్యదర్శులుగా చీలపల్లి యాదగిరి, కే సదానందం గౌడ్, ఉప్పరి విఠల్, కరంజ జైపాల్, ఆకుల వెంకటేశం, కోశాధికారిగా నీలి రమేష్, మండల యువమోరాన అధ్యక్షులుగా వడ్ల బాలరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా గురుకుల వసంత, కిసాన్ మోర్చా అధ్యక్షులుగా రంగరాజు రవి, గిరిజన మోర్చా అధ్యక్షులుగా వర్త్య వీరేవం, బిసి మోర్చా అధ్యక్షులుగా టి కృష్ణ, కుమ్మరి మహేష్, నేనావత్ వికాస్, మురాడి రవి, ఎన్ సంతోష్, రేఖా నాయక్, నీలి సతీస్, మాణిక్యం, వెంకట్, కె పవన్, చింతకాయల నర్సిం లు, సభ్యులుగా నీలి దీపక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల శాఖ అధ్యక్షులు యాదగిరి తెలిపారు.

## బిజెపి మండల స్థాయి బూత్ సమావేశం

**మనూర్, మార్చి 9, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ మండల స్థాయి బూత్ కమిటి సమావేశాన్ని శనివారం మండల కేంద్రమైన మనూర్‌లో నిర్వహించారు. ఇజెపి అసెంబ్లి కన్వీనర్ రజనీకాంత్, మండల అధ్యక్షులు ఈశ్వరప్పల ఆధ్వర్యంలో కొనసాగిన సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, మల్లయ్యస్వామి, చాకలి అశోక్, బోరంచ ఏసయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపవాస దీక్షలు విరమించిన భక్తులు

**కొండపాక, మార్చి 9, ప్రభాతవార్త**
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉపవాస ధీక్షలను చేపట్టిన కొంత మంది భక్తులు అదివారం మద్యాహ్నం దీక్షలను విరమించారు. దీక్షలు చేపట్టిన సమయంలో ఏలాంటి అహార పదార్థలు తీసుకొకుండా శనివారం రోజంతా ఉపవాసం కార్యక్రమం నిర్వహించి రాత్రి నిద్ర పోకుండా ద్వగరం నిర్వహించారు. కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లో గత రెండు రోజులుగా సాగిన మహాశివరాత్రి పర్వదిన మహోత్సవాలు అదివారంతో ఘనంగా ముగిసాయి.

### సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన కొమ్మూరి



సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న ప్రతాప్‌రెడ్డి

**మద్దూరు, మార్చి 9, ప్రభాతవార్త**
మద్దూరు మండలం సలాక్‌పురం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు జనగామ జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధిచేసుకునేందుకు కృషి చేస్తానని అందుకు కావలసిన నిధులు తెస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కామెడి జీవన్‌రెడ్డి, ఎంపిటీసి ఈర్రి రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బందారం శ్రీను, ఉట్ల శ్రీధర్‌రెడ్డి, గద్దల మహేందర్, ముస్యాల మనోమర్, గోనెపల్లి పర్శరాములు, ఎర్ర భాస్కర్, మల్లేశం, దండు కర్ణాకర్, బియ్య రాజు, ఎర్ర ప్రేమ్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

### వన్‌టౌన్ సీఐను సత్కరించిన నాయకులు



వన్‌టౌన్ సీఐని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరిస్తున్న బిజెపి నాయకులు

**సిద్దిపేట రూరల్, మార్చి 9, ప్రభాతవార్త :**
సిద్దిపేట వన్‌టౌన్ సీఐగా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మీబాబును బిజెపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటికొండ శ్రీనివాస్, రాజు, గోపాల్, లక్ష్మణ్, ప్రశాంత్, భూమేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయి

### -మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకన్న,ఎస్ఐ తోట మహేష్

**హుస్నాబాద్, మార్చి9, ప్రభాతవార్త**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శరీర దరుడ్యాన్ని పెంపొందిస్తాయని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్‌లు అన్నారు. శనివారం మండలంలోని పోతారం(ఎస్)లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తితో కలసి ప్రారంభించారు. ఈ పోటీలను ఎస్ఐ తోట మహేష్ టాస్ వేసి ప్రారంభించారు. అంతకు ముందు క్రీడాకారుల దుస్తూలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుడ్యాన్ని పెంచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తూ ఏకాగ్రతతో చదువుకోవడానికి తోడ్పడతాయన్నారు. ప్రతీ ఏటా కబడ్డి పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను వెలికి తీసున్న కబడ్డి నిర్వాహకుడు కృష్ణను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఆకతాయిలుగా తిరుగుతున్న మేము ఈరోజు పోలీస్ ఆర్మీలలో ఉద్యోగాల్లో స్థిరపడ డానికి కృష్ణ కబడ్డి టోర్నమెంట్ తమకు చేయూతనిచ్చిందని పలువురు కానిస్టేబుల్, ఆర్మీ ఉద్యోగాలు పొందిన యువకులు వెల్లడించారు.




మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

# అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పెద్దపట్నం

### -తరలివచ్చిన భక్త జనం కిటకిటలాడిన మల్లన్న దేవాలయం -జాగరణ చేసి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**కొమురవెల్లి, మార్చి 9, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా జరిగే ప్రధాన ఘట్టాలలో ఒక్కటైన పెద్దపట్నం శుక్రవారం రాత్రి అలయవర్గాలు అత్యంతం అంగరంగవైభవంగా భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినం రోజున రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడంతో స్వామి వారి పరిసరా ప్రాంతాలు కిటకిటలాడాయి. అత్యంత వైభవంగా భక్తి శ్రద్దలతో పెద్దపట్నం కార్యక్రమం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు జాగరణ చేసి మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులు కోనేటిలో స్నానం అచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం కావడంతో భక్తులు శంభోశంకర..హరహర మహాదేవ అంటూ స్వామి వారి సన్నిధికి చేరుకున్నారు. వేలాదిగా భక్తులు స్వామి వారి దర్శనానికి రావడంతో భక్తులు క్యూలైన్లు గంటల తరబడి నిలుచుండి స్వామి వారిని దర్శించుకున్నారు. గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి భక్తులు బోనాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి కల్యాణోత్సవాన్ని, స్థల పురణాన్ని ఒగ్గు పూజారులు పంచరంగులతో తయారు చేసిన పట్నం వద్ద జానపద గేయాలు పాడుతూ స్వామివారిని స్మరించుకుంటూ పెద్దపట్నం కార్యక్రమాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లింగోద్భవ కాలం రాత్రి 12 గంటలకు శ్రీ మల్లికార్జున స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం స్వామి వారిని సూతిసూ పెద్దపట్నం కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్స వ విగ్రహాలను అలయ అర్చకులు రాజగోపురం, రాతిగీరలు తదితర ప్రాంతాలలో ఊరేగించి తిరిగి అల యంలోకి తీసుకెళ్లారు. ఒగ్గు పూజారులు రాత్రి 12 గంటలకు



పెద్దపట్నం వేసిన దృశ్యం

మొదటగా గంగ స్నానం, 12.30కి బియ్యాన్ని సుంకు పట్టడదం, 1 గంటకు మైలుపోలు తీసి రాత్రి 2 గంటల సమయంలో ఒగ్గు పూజారల భక్తిశ్రద్దలతో పంచరంగులు కుంకు మ(ఎరుపు), పసుపు, తెలుపు(బియ్యం పిండి) అకుపచ్చ(తంగెడు పిండి) గులాలు తదితర చూర్ణాలను కలిపి ముగ్గులుగా వేసి 42 వరుసలతో పట్నం వేశారు. స్వామి వారికి బోనం నివేదనగా చెల్లించగానే అలయ అర్చకులు స్వామి వారి ఉత్స వ విగ్రహాలను తీసుకువచ్చి వేకువజామున పట్నం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన వెంటనే పట్నం దాటారు. అనంతరం స్వామి వారిని దర్శించుకు న్నారు. కాగా భక్తులు పట్నం పైకి దూసుకురావడంతో భక్తుల రద్దిని నియం త్రించడానికి పోలీసులు, ఎన్‌సీసీ క్యాండెట్స్ భక్తులపై లాఠీలు ఝూళిపించారు.

# నాణ్యత లేని రోడ్డు...వారం రోజులకే పగుళ్లు

### -కాంట్రాక్టర్లలో అధికారులు కుమ్మక్కు



సీతానగర్‌లో సిసి రోడ్డు వేసిన వారం రోజుల్లోనే పగుళ్ల పడిన దృశ్యం

**అల్లాదుర్గం, మార్చి 9,ప్రభాతవార్త :**
కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు కావడంతో నాసిరకం రోడ్లు నిర్మిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయలనే లక్ష్యంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నా అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కు అవుతుండంతో ప్రభుత్వ నిధులు బూడిదలో పోసిన పన్నీరులాగా మారిపోతున్నాయి. మండలంలోని సీతానగర్ గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డును ఇందుకు ఉదహరించవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... సీతానగర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి 5 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా గ్రామంలో సిసి రోడ్డును నిర్మించారు. రోడ్డు నిర్మాణ ప్రారంభం సమయంలో కాని, రోడ్డు పనులు కొనసాగుతున్న తరుణంలో కాని అధికారులు కనీసం చుట్టపు చూపుగా కూడా అటువైపుగా రాకపోవడంతో కాంట్రాక్టర్ తన ఇష్టారీతిగా నాణ్యత లేకుండా రోడ్డును నిర్మించారు. రోడ్డు వేసిన వారం రోజుల్లోనే రోడ్డుపై పగుళ్ల పడ్డాయంటే రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేదని ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు. గ్రామంలో సిసి రోడ్డు పనులు వేస్తుండగా గ్రామస్థులు పడ్ద ఆనందం వారం రోజుల్లోనే ఆవిరైపోయింది. అధికారుల అలక్ష్యం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా రోడ్డుపై పగుళ్ల ఏర్పాడ్డాయని, సంబంధిత కాంట్రాక్టర్‌పై జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలోని చెరువు, కుంటలు, చెక్‌డ్యాంలు నింపాలి

### రైతుల పంట పొలాలు కాపాడాలి : సీపీఎం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలోని రిజర్వాయర్‌ల ద్వారా జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నింపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులె చుక్క రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పంటలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. పంటలకు చీడపీడలు తగిలి అనేక రూపాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్న తరుణంలో నీరు కూడా అందించకపోవడం వలన రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. వేలా కోట్ల రూపాయాలతో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగు నీరు అందించకుంటే ప్రాజెక్టులు నిర్మించి ఏమిలాభామన్నారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నింపి రైతులను అదుకోవాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం




సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు రాములు

నాయకులు కాముని గోపాలస్వామి, అముదాల మల్లారెడ్డి, రాళ్లబండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డుబర్ల భాస్కర్, కొంగరి వెంకటమావో, చొప్పరి రవికుమార్, అమ్ముల బాలనర్స య్య, తిప్పారపు శ్రీనివాస్, బద్దిపడగ కృష్ణారెడ్డి, బండకింది అరుణ్‌కుమార్, దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష తాడూరి రవీందర్, తాటికొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

### -ప్రభుత్వనికి విన్నవించిన ఉద్యోగ ఉపాధ్యాయులు



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందించిన ఉపాధ్యాయులు

**కొండపాక, మార్చి 9, ప్రభాతవార్త**
జిఓ 317ను పునర్‌సమీక్ష చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఉపాధ్యాయులు కోరుతు దుద్దెడలో అయకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఅర్ఎస్ ప్రభుత్వం హయంలో 317 జిఓ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా నష్టం జరిగిందని తెలిపారు. 317 జిఓ ద్వారా స్థానికతను కోల్పొయిన ఉదోగ, ఉపాధ్యాయులు ప్రతి రోజు వందల కిలో మిటర్లు ప్రయాణం చేసి కుటుంబ బాధ్యతలను నిర్వహించలేక మనోవేదనకు గురై కొంత మంది ఉపాధ్యాయులు అత్మహత్యలు చేసుకున్నారని, మరి కొంత మంది గుండె అగిపోయి చనిపోయిన సందర్భాలున్నాయని తెలిపారు. మరి కొంత మంది మానసిక క్షోభకు గురై అనారోగ్యల బారిన పడ్డరాని వాపోయారు. తమకు స్థానిక జిల్లాలనే కేటాయించాలని మత్రిని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ జిఓ 317 జిఓ పునసమీక్ష కమిటి సభ్యులుగా ఉన్నందున కమిటీ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను తొందరగా పరిష్కరించాలని ఉపాధ్యాయులు కోరారు. మంత్రికి వినతి పత్రం ఇచ్చిన ఉపాధ్యాయులు పబ్బోజు ఈశ్వరయ్య, తాళ్ల నాగరాజు, అక్కమ్ ఐలయ్య, విష్ణు, రాజసంహా, చంద్రశేఖర్, బాలస్వామి, జీవన్, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అనాలోచిత నిర్ణయం వల్ల నియోజకవర్గ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం

### -జిల్లాల పునర్‌విభజన హుస్నాబాద్ నిరుద్యోగులకు శాపమా...!?



నోటిఫికేషన్ పత్రాలు చూపిస్తున్న నిరుద్యోగులు

**హుస్నాబాద్‌టౌన్, మార్చి9, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ అనాలోచిత నిర్ణయం వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. శనివారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉనప్పుడు కరీంనగర్ జిల్లాలో ఉన్న హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాలలను రాజకీయ స్వలాభం కోసం సిద్దిపేట జిల్లాలో కలిపారని తద్వార సింగరేణి ఉద్యోగ నోటిఫికేషన్ ఈనెల 1వ విడుదల కాగా నోటిఫికేషన్‌లో లోకల్, నాన్‌లోకల్ గోల మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కరీంనగర్ జిల్లాలో చదువుకున్న తాము నూతన జిల్లాలు ఏర్పడగా సిద్దిపేట జిల్లాలో కలవడం వల్ల నాలుగు మండలాలు నాన్ లోకల్ కోటా పడుతోందని, తద్వార లోకల్ క్యాండెట్‌గా ఉంటే వచ్చే 95శాతం ఉద్యోగాలకు కాక నాన్‌లోకల్ కోటాలో కేవలం 100కి 5 ఉద్యోగాలు మాత్రమే వచ్చే అవకాశాలు ఉండగా తమకు రావాల్సిన 95 ఉద్యోగాలను తాము బిఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల కోల్పోవాల్సి వస్తుందని మండిపడ్డారు. జిల్లాల పునర్ విభజన హుస్నాబాద్ నియోజకవర్గంలోని హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల నిరుద్యోగ యువతకు శాపంగా మారిందన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు న్యాయం జరిగే విధంగా చూసుకుని తమ భవిష్యత్తును కాపాడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు ఎం నరేష్, జె తిరుపతి, రమేష్, లక్‌పతి, హరీష్, అరవింద్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు దిశగా బిఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలి

**బెజ్జంకి, మార్చి 9, ప్రభాతవార్త :**
రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండలంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలసమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ గెలిచిన 5 యేండ్ల కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. చేత గానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్‌గుప్తా, బోయినపల్లి శ్రీనివాస్ రావు, దుంబాల రాజామహేందర్‌రెడ్డి, కచ్చు రాజయ్య, ఎల శేఖర్‌బాబు, బోనగిరి శ్రీనివాస్, ఎలుక దేవయ్య, దీటి రాజు, వంగల నరేష్, బిగుల్ల మోహన్, దీటి బాలనర్సు, పర్శరాములు, తిరుపతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

## కళాకారులకు సన్మానం



కళాకారులను సన్మానిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, మార్చి 9, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అందె గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 65 మంది కళాకారులకు సామాజిక సమరసత అధ్వర్యంలో సన్మానం చేసి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, భాగవతం వివిధ పౌరాణిక ఇతివృత్తంలతో కథలు నాటకాలు, భజనలతో సమాజంలో జాగృతి తీసుకువచ్చేందుకు వారు చేసిన కృషి అభినందనీయమన్నారు. తడకపల్లి అవాస విద్యార్థులు, స్థానిక హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు అందరినీ అకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికురాలు నారాయణమ్మ, సామాజిక సమరసత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అకుల నరేష్‌బాబు, జిల్లా కార్యదర్శి సంతోష్, సుమన్, పోచయ్య, పర్శరాములు, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**హుస్నాబాద్, మార్చి9, ప్రభాతవార్త**
నేడు(ఆదివారం) రోజున లయన్స్‌క్లబ్ ఆఫ్ హుస్నాబాద్, రేనే హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో హుస్నాబాద్ పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ ఆఫ్ హుస్నాబాద్ పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో గుండె, చాతి, జనరల్ ఫిజిషియన్ వైద్యులు హాజరవుతున్నారని కావున అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ నిర్మాణానికి విరాళం అందిచిన దాతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**హుస్నాబాద్, మార్చి9, ప్రభాతవార్త**
హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో నిర్మిస్తున్న మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు కరీంనగర్‌కు చెందిన చీటి సునితరాజేశ్వర రావులు శనివారం రోజున రూ 5వేల1వంద 16 రూపాయల విరాళంగా అందించగా కరీంనగర్‌కు చెందిన బెల్లంకొండ అరుందతిఉపేందర్‌రావులు రూ 2వేల 1వంద 16 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందించినట్లు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూనే ఇంకా దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం పురస్కరించుకొని సన్మానం



మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఎంపిఓ

**సిద్దిపేట అర్బన్, మార్చి 9, ప్రభాతవార్త :**
మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో శనివారం అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎం, అశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ మహిళ సిబ్బందిని గ్రామ ప్రత్యేకాధికారి ఎంపిఓ శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని తెలిపారు. మహిళలను చిన్న చూపు చూడడం సరికాదన్నారు. కార్యక్రమంలో మాజీ అత్మకమిటీ డైరెక్టర్ కనకమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేరిలాలో కొనసాగుతున్న మల్లన్న జాతర ఉత్సవాలు

**వెల్దుర్తి, మార్చి9 ప్రభాతవార్త:**
గత నాలుగు రోజుల నుండి మండల పరిధిలోని శేరిలాలో మల్లన్న జాతర ఉత్స వాలను యాదవులు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం వెల్దుర్తిలోని గ్రామ దేవతలైన నల్లపోచమ్మ, ముత్యాలమ్మలకు ఘనంగా బోనాలను ఊరేగించారు. మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బడంపేట జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



బడంపేట జారత ఉత్స వాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న టిఎస్ఎస్‌సిడిసి మాజీ చైర్మన్ నరోత్తం దృశ్యం

**జహీరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బడంపేట గ్రామంలోని శ్రీ రాచన్న స్వామి, శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ జాతర మహోత్సవ గోడ పత్రికను శనివారం టిఎస్ఎస్‌సిడిసి మాజీ చైర్మన్ నరోత్తం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఇఓ శివరుద్రప్పస్వామి, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ ఎంపిటిసి మృతి

**ములుగు, మార్చి 9 (ప్రభాతవార్త):**
ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సురేందర్ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సురేందర్ ఎంపిటిసిగా ఉన్న సమయంలో తన పరిధిలోని గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. సురేందర్ మృతి తీరని లోటు అన్నారు.